భూమి వారసత్వ మార్పిడికి లంచం

- 22 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ జీపీవో


పట్టుబడ్డ జీపీవో శ్రీనివాస్

కాగజ్‌నగర్, అక్టోబర్ 29 (విజయక్రాంతి): భూమి వారసత్వ మార్పిడి కోసం లంచం తీసుకుంటుండగా మోసం గ్రామపంచాయతీ అధికారి శ్రీనివాస్ గురువారం కాగజ్‌నగర్ తహసీల్దార్ కార్యాలయంలో రూ.22 వేల లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలం మోసం గ్రామ పంచాయతీ పరిధిలోని ఆరెగూడ గ్రామానికి చెందిన రైతులు చౌదరి మోహన్ రావు, సంతోష్ అన్నదమ్ములు. వారి తండ్రి చౌదరి పెంటయ్య పేరిట ఉన్న 18 ఎకరాల భూమిని వారసత్వంగా తమ పేర్లపై మార్చాలని జీపీఓ శ్రీనివాస్‌ను కోరారు. ఇందుకోసం ఆయన రూ.50 వేలు డిమాండ్ చేసినట్లు రైతులు ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశారు. చివరకు రూ.22 వేలు ఇచ్చేందుకు అంగీకరించిన రైతులు ఏసీబీని ఆశ్రయించారు. రైతుల ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు పథకం ప్రకారం లంచం తీసుకుంటున్న సమయంలో జీపీఓను పట్టుకున్నారు. అంతకుముందు తహసీల్దార్ మధుకర్‌తో పాటు ఇతర సిబ్బందిని సుమారు మూడు గంటలపాటు విచారించారు. అనంతరం జీపీఓ శ్రీనివాస్‌ను అరెస్టు చేసి తీసుకెళ్లారు.

పుష్కరాల నాటికి అంతా సిద్ధం చేయాలి

- మార్చి నాటికి కాళేశ్వరం ప్రధాన ఆలయ పునర్నిర్మాణం పూర్తవ్వాలి
- దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్
- ఆలయ నిర్మాణ పనుల పరిశీలన


కాళేశ్వరంలో విజయ గణపతి ఆలయ నిర్మాణ ప్రాం తంలో పూజలు చేస్తున్న శైలజారామయ్యర్

భూపాలపల్లి/కాళేశ్వరం/మంథని, అక్టోబర్ 29 (విజయక్రాంతి): గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణ పనులను వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తి చేయాలని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ అధికారులను ఆదేశించారు. ఆలయ అభివృద్ధితో పాటు అష్టతీర్థాల ఘాట్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. గురువారం దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఆమె కాళేశ్వరంలో పర్యటించారు. ప్రధాన ఆలయం, రామాలయం, జ్ఞానవాపి బావి, శుభానందిని అమ్మవారి ఆలయ నిర్మాణ పనులను పరిశీలించారు. విజయ గణపతి ఆలయ నిర్మాణ ప్రాంతంలో కొబ్బరికాయ కొట్టి పూజలు నిర్వహించారు. అనంతరం సరస్వతి ఘాట్‌ను సందర్శించి అష్టతీర్థాల అభివృద్ధి, ఘాట్ల నిర్మాణం, భూసేకరణ, బోట్ జెట్టీ ఏర్పాటుపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆలయ ఈఓ కార్యాలయంలో నిర్వహించిన సమీక్షలో శైలజా రామయ్యర్ మాట్లాడుతూ.. ప్రధాన ఆలయంతో పాటు ఉపాలయాలు, మండపాల నిర్మాణాలను నాణ్యతలో రాజీ లేకుండా నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు. అష్టతీర్థాల ఘాట్ల ఫౌండేషన్ డ్రాయింగులు, డ్రైనేజీ, విద్యుత్ డిజైన్లను త్వరగా ఖరారు చేసి పనులు ప్రారంభించాలని సూచించారు. అవసరమైన యంత్రాలను అందుబాటులో ఉంచడంతో పాటు కార్మికుల సంఖ్యను పెంచాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఆలయ నిర్మాణ పనులపై ప్రతి వారం సమీక్ష నిర్వహించాలని, జిల్లా కలెక్టర్ స్థాయిలో నిరంతర పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. తాను ప్రతి నెలా క్షేత్రస్థాయిలో పర్యటించి పనుల పురోగతిని పరిశీలిస్తానన్నారు. రహదారులు, ఇతర మౌలిక వసతుల అభివృద్ధి పనులను కూడా పుష్కరాల అవసరాలకు అనుగుణంగా చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో ధార్మిక సలహాదారు గోవింద హరి, సబ్ కలెక్టర్ సౌరవ్ శర్మ, ఇంజినీరింగ్ అధికారులు, పర్యాటక శాఖ ప్రతినిధులు, ట్రస్ట్ బోర్డు సభ్యులు, కాంట్రాక్టర్లు, నిర్మాణ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

మంథనిలో పనుల పరిశీలన

దేవాదాయ శాఖ డైరెక్టర్ హనుమంతరావు, పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి మంథనిలోని గోదావరి పుష్కర ఘాట్ వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యార్ పరిశీలించారు. మంథని పుష్కర ఘాట్ పునర్నిర్మాణం, విస్తరణ పనులకు ప్రభుత్వం రూ.23 కోట్లు మంజూరు చేసిందని, గౌతమేశ్వర స్వామి ఆలయాన్ని రూ.10 కోట్లతో ఆగమశాస్త్ర నిబంధనల ప్రకారం పునర్నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. 2027లో జరగనున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు. కాశీ తరహాలో మంథనిలో ప్రతిరోజూ సాయంత్రం గోదావరి నదికి సప్త హారతులు నిర్వహించేలా ఏర్పాట్లు చేయనున్నట్లు పేర్కొన్నారు. పుష్కర ఘాట్ పునర్నిర్మాణం, విస్తరణ పనులకు సంబంధించిన టెండర్ ప్రక్రియ పూర్తయిందని, కాంట్రాక్టర్ ఎంపిక కూడా పూర్తయినందున త్వరలోనే పనులు ప్రారంభం కానున్నాయని వెల్లడించారు. వచ్చే ఏడాది మార్చి చివరి నాటికి పనులు పూర్తి చేసేలా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. మంథనితో పాటు ఓదెల, రామగుండం ప్రాంతాల్లోనూ చిన్న పుష్కర ఘాట్లు ఏర్పాటు చేయనున్నట్లు శైలజ రామయ్యార్ తెలిపారు. మంథనిలోని గౌతమేశ్వర స్వామి ఆలయాన్ని రూ.10 కోట్ల వ్యయంతో ఆగమశాస్త్ర నిబంధనలకు అనుగుణంగా పునర్నిర్మిస్తున్నట్లు తెలిపారు. గోదావరి పుష్కరాల ఏర్పాట్ల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘానికి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఆయన ఆదేశాల మేరకు పనుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఆమెవెంట అదనపు కలెక్టర్ శ్రీరాములు, రెవెన్యూ డివిజనల్ అధికారి సురేష్ ఉన్నారు.

సుప్రీంలో సుశీ ఇన్‌ఫ్రాకు చుక్కెదురు..

- రేడియల్ రోడ్–2 టెండర్ల నిలిపివేతకు పిటిషన్
- తిరస్కరించిన సర్వోన్నత న్యాయస్థానం
- హైకోర్టులోనే తేల్చుకోవాలని సూచన

హైదరాబాద్, అక్టోబర్ 29 (విజయక్రాంతి): రేడియల్ రోడ్–2 ప్రాజెక్టు టెం డర్ల వివాదంపై సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్‌రెడ్డికి చెందిన సుశీ ఇన్ ఫ్రా కంపెనీ దాఖలు చేసిన పిటిషన్‌పై గురువారం విచారణ చేపట్టిన ధర్మాసనం.. ప్రస్తుత టెండర్ల ప్రక్రియను నిలిపివేయాలన్న విజ్ఞప్తిని తిరస్కరించింది. తమ బిడ్‌ను నిబంధనలకు విరుద్ధంగా తిరస్కరించారంటూ సుశీ ఇన్‌ఫ్రా సుప్రీంకోర్టును ఆశ్రయించింది. టెండర్ల ప్రక్రియను తక్షణమే నిలిపివేయాలని కోరింది. అయితే ఈ కేసు ఇప్పటికే తెలంగాణ హైకోర్టు సింగిల్ జడ్జి వద్ద విచారణలో ఉన్నందున అక్కడే తేల్చుకోవాలని సు ప్రీంకోర్టు స్పష్టం చేసింది. హైకోర్టులో ఈ పిటిషన్‌పై ప్రాధాన్యత క్రమంలో విచారణ జరిపి త్వరగా నిర్ణయం తీసుకోవాలని సూచించింది. ఇదే సమయం లో ప్రాజెక్టు టెండర్లను దక్కించుకున్న ఎన్సీసీ, జీకేసీ, బీవీఎస్ఆర్ కంపెనీలను కేసులో ప్రతివాదులుగా చేర్చాలని ఆదేశించింది. ఈ మూడు సంస్థలు రెండు వారాల్లోగా తమ వాదనలతో కౌంటర్ అఫిడవిట్లు దాఖలు చేయాలని పేర్కొం ది. అనంతరం సుశీ ఇన్‌ఫ్రా మరో వా రంలోగా రిజాయిండర్ సమర్పించాలని స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు టెండర్ల ప్రక్రియపై స్టే ఇచ్చేందుకు నిరాకరించడంతో ప్రాజెక్టుకు సంబంధించిన తదుపరి న్యాయపరమైన ప్రక్రియ తెలంగాణ హైకోర్టులో కొనసాగనుంది. హైకోర్టు విచారణలో వెలువడే నిర్ణయం ఈ టెండర్ల వివాదంలో కీలకం కానుంది.

పొదుపు దినోత్సవ శుభాకాంక్షలు

శ్రీనిధి మ్యూచువల్లి

ఎయిడెడ్ కో-ఆపరేటివ్ థ్రిఫ్ట్ & క్రెడిట్ సొసైటీ లిమిటెడ్

Srinidhi Mutuallly Aided Co-Operative Thrift and Credit Society Ltd.
Regd.No.AMC/MNR/DCO/2015/3204 (Macs-ACT)

ఈనాటి చిన్న మొత్తాల పొదుపు రేపటి బంగారు భవిష్యత్తుకు పెద్ద మదుపు.
పొదుపు మనిషి జీవితానికి క్రమబద్ధమైన ఆర్థిక భద్రతకు భరోసా ఇస్తుంది.

సహకార సంస్థ రంగంలో 10 సం॥రాల అనుభవం ఉన్న మేనేజ్‌మెంట్ నడుపుతున్న సంస్థ.
గత 10 సం॥రాలుగా మెచ్చురిటీ చెల్లింపులలో ఖచ్చితమైన సమయపాలన, నమ్మకమైన నిబద్ధత కలిగిన మేనేజ్‌మెంట్. 2015లో ప్రారంభించబడి విజయవంతంగా నడుపుతున్న సంస్థ.

1. సేవింగ్ అకౌంట్స్
2. రికరింగ్ డిపాజిట్స్
3. ఫిక్స్‌డ్ డిపాజిట్స్
4. ఆర్.డి. మీద లోన్స్
5. జనరల్ ఇన్సూరెన్స్
6. యాక్సిడెంటల్ ఇన్సూరెన్స్


S. NAGALAXMI President
ANJANEYULU CFO (Chief Financial Officer)

Flat No. 8-3-128, 29/c, 1st Floor, GPL Complex,
Opp: Govt. DIET College, Mettugadda, Mahabubnagar - 509001

Cell: 7032893153 , 9885123550

यूनियन बैंक ऑफ इंडिया యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ)

బాలాపూర్ శాఖ ప్లాట్ నం. 8, త్రివేణి నగర్, బాలాపూర్ క్రాస్ రోడ్స్, మీర్‌పేట్, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్–500097

సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు

REF:172216650000066 తేది:21.10.2026

దిగువవారికి: 1(a) శ్రీ నాగరాజు శివ (రుణగ్రహీత), ఇంటి నం. 8–3–231/ఏ/410, 1వ అంతస్తు, 103, యూనిక్ రెసిడెన్సీ బ్లాక్–ఏ, శ్రీకృష్ణ నగర్, యూసుఫ్‌గూడ, ఖైరతాబాద్ సబ్ జిల్లా, హైదరాబాద్–500045. **1 (b) శ్రీమతి స్వాతి శివ (సహ–రుణగ్రహీత)**, ఇంటి నం. 8–3–231/ఏ/410, 1వ అంతస్తు, 103, యూనిక్ రెసిడెన్సీ బ్లాక్–ఏ, శ్రీకృష్ణ నగర్, యూసుఫ్‌గూడ, ఖైరతాబాద్ సబ్ జిల్లా, హైదరాబాద్–500045. **ఆస్తి చిరునామా: 1(a):** శ్రీ నాగరాజు శివ, ఇంటి నం. 1–8–725 (60 2 RT) ప్రకాష్‌నగర్, బేగంపేట్, సికింద్రాబాద్, తెలంగాణ–500016. **1(b):** శ్రీమతి స్వాతి శివ, ఇంటి నం. 1–8–725 (60 2 RT) ప్రకాష్‌నగర్, బేగంపేట్, సికింద్రాబాద్, తెలంగాణ–500016.

సర్/ మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13 (3)తో చదువబడే సెక్షన్ 13 (2) క్రింద నోటీసు.

ఇందులో చిరునామాదారు 1(a) (రుణగ్రహీత) & 1(b) (సహ–రుణగ్రహీత) అయిన మీరు మా **బాలాపూర్ శాఖ** నుండి దిగువ రుణ సదుపాయాలను వినియోగించుకున్నారు మరియు బకాయిలు / వాయిదా / వడ్డీ చెల్లించుటలో / ఖాతాలు సంతృప్తికరంగా నిర్వహించుటలో విఫలమైనారు మరియు అందువల్ల ఇన్‌కమ్ రికగ్నిషన్ మరియు ప్రుడెన్షియల్ అకౌంటింగ్ నియమాల ప్రకారం RBI మార్గదర్శకాల ప్రకారం మీ ఖాతాలు 19–10–2026 నాటికి నిరర్థక ఆస్తిగా వర్గీకరించబడింది. మీ ఖాతాలలో బకాయి మొత్తం 21–10–2026 నాటికి **రూ. 2,22,00,721.89 (రెండు కోట్ల ఇరవై రెండు లక్షల ఏడు వందల ఇరవై ఒక్క రూపాయల ఎనభై తొమ్మిది పైసలు మాత్రమే).**

పైన తెలిపిన ఖాతాలకు సంబంధించి నం.1(a) (రుణగ్రహీత) & 1(b) (సహ–రుణగ్రహీత) అయిన మీ నుండి బ్యాంకుకు బకాయి మొత్తం వివరాలు దిగువ తెలియజేయబడినవి.

వసతి రకం	NPA తేదీ అనగా 19–10–2026 నాటికి బకాయి మొత్తం	21–10–2026 నాటికి వర్తించని వడ్డీ	అపరాధ వడ్డీ (సింపుల్)	బ్యాంక్ ద్వారా భరించబడిన వ్యయం/ ఛార్జీలు	బకాయి మొత్తం
Term Loan (Housing Loan) A/c No 172216650000066	Rs 2,16,45,588.00	Rs 5,54,597.89	Rs. 536	-	Rs 2,22,00,721.89
మొత్తం బకాయి: రెండు కోట్ల ఇరవై రెండు లక్షల ఏడు వందల ఇరవై ఒక్క రూపాయల ఎనభై తొమ్మిది పైసలు మాత్రమే					Rs 2,22,00,721.89

బ్యాంక్‌కు బకాయి ఉన్న నగదు లేదా బకాయి చెల్లింపు సెక్యూర్డ్ చేయుటకు **శ్రీ నాగరాజు శివ మరియు శ్రీమతి స్వాతి శివ 04–09–2024**న డాక్యుమెంట్లు ఎగ్జిక్యూట్ చేశారు మరియు (MOTD NO 1880/2024 MOTD Date 04.09.2024) విధానం ద్వారా సెక్యూరిటీ ఇంటరెస్ట్ కల్పించారు.

తనఖాపెట్టబడిన ఆస్తి దిగువ వివరించబడింది

హైదరాబాద్/సికింద్రాబాద్, బేగంపేట్ ప్రకాష్‌నగర్ వద్దగల నం.1–8–725 (60 2RT) కలిగిన ఆవరణ బిల్టప్ ఏరియా గ్రౌండ్ ఫ్లోర్ 1062 చ.అడుగులు, మొదటి అంతస్తు 1062 చ.అడుగులు, 2వ అంతస్తు 1062 చ.అడుగులు, 3వ అంతస్తు 1062 చ.అడుగులు మరియు పెంట్ హౌస్ 379 చ.అడుగులు, 166.66 చ.గజాలు లేదా 139.35 చ.మీటర్ల విస్తీర్ణం GHMC no.1–8–725/GF (60 2RT), 1–8–725/FF(60 2RT), 1–8–725/SF(60 2RT), 1–8–725/TF(60 2RT) కలిగిన పూర్తి భవనం యావత్తూ. PTIN No.1180108674, 1180121009, 1180121008, 1180108486 మరియు **సరిహద్దులు:** ఉత్తరం: ఇంటి నం. 59/2RT, దక్షిణం:ఇంటి నం. 62/2RT, తూర్పు: రోడ్డు, పడమర: ఇంటి నం. 55/2RT.

అందువల్ల సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13 (2) నియమాల ప్రకారం ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా పూర్తిగా మీ బకాయి చెల్లించవలసిందిగా మరియు మీ ద్వారా ఎగ్జిక్యూట్ చేయబడిన రుణ డాక్యుమెంట్ల యొక్క నియమ నిబంధనల ప్రకారం కాంట్రాక్చువల్ రేట్ వంతున తదుపరి వడ్డీ మరియు ఛార్జీలతో సహా **రూ. 2,22,00,721.89 (రెండు కోట్ల ఇరవై రెండు లక్షల ఏడు వందల ఇరవై ఒక్క రూపాయల ఎనభై తొమ్మిది పైసలు మాత్రమే)**లను చెల్లించవలసిందిగా ఇందుమూలంగా మీరు కోరబడుతున్నారు. లేని యెడల సదరు చట్టం క్రింద ఇవ్వబడిన ఏవేని లేదా అన్ని హక్కులను వినియోగించుకొనుట ద్వారా పైన తెలిపిన సెక్యూరిటీ అమలుకు మేము కట్టుబడి ఉన్నాము.

చట్టంలోని సెక్షన్ 13(13) ప్రకారం ఈ నోటీసు స్వీకరణ తర్వాత బ్యాంక్ అనుమతి లేకుండా పై సెక్యూరిటీలను విక్రయించుట లేదా వ్యవహరించుట నుండి మీరు నిరోధింపబడుతున్నారు.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి SARFAESIలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ 8 నిబంధనలు గమనించవలసిందిగా మీకు తెలియజేయడమైనది.

తేది: 29–10–2026, ప్రదేశం: హైదరాబాద్, సం/– అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

నిమ్స్‌లో అవినీతి, అక్రమాలు!

- ఏసీబీ, డ్రగ్ కంట్రోల్, ఫుడ్ సేఫ్టీ అధికారుల మెరుపు దాడులు


నిమ్స్‌లో అధికారుల తనిఖీలు

హైదరాబాద్ సిటీ బ్యూరో, అక్టోబర్ 29 (విజయక్రాంతి): హైదరాబాద్‌లోని నిజామ్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఆసుపత్రిపై గురువారం ఏసీబీ, ఫుడ్ సేఫ్టీ, డ్రగ్ కంట్రోల్ అధికారులు ఏకకాలంలో దాడులు నిర్వహించడం తీవ్ర కలకలం రేపింది. ఆసుపత్రిలోని వివిధ విభాగాల్లో పెద్ద ఎత్తున అవినీతి, అక్రమాలు జరిగాయన్న విమర్శల నేపథ్యంలో ఈ సంయుక్త తనిఖీలు చేపట్టారు. ఏసీబీ సెంట్రల్ ఇన్వెస్టిగేషన్ డీఎస్పీ లక్ష్మీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 10 మంది అధికారుల బృందం నిమ్స్ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్‌లో సోదాలు నిర్వహించింది. కొనుగోళ్లు, టెండర్లు, నిధుల వినియోగానికి సంబంధించిన కీలక రికార్డులను, బిల్లులను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. అనుమానాస్పదంగా ఉన్న పలు పత్రాలను స్వాధీనం చేసుకున్నారు.

ఔషధ నిల్వలు, సర్జికల్ స్టోర్లలో దర్యాప్తు

మరోవైపు ఆసుపత్రిలోని సర్జికల్ స్టోర్స్, మెడికల్ షాపులపై నలుగురు డ్రగ్ ఇన్‌స్పెక్టర్ల బృందం తనిఖీలు చేపట్టింది. మందులు, వైద్య పరికరాల కొనుగోళ్లలో జరిగిన గోల్‌మాల్‌తో పాటు, రికార్డుల్లోని స్టాక్‌కు, భౌతిక నిల్వలకు ఉన్న తేడాలను అధికారులు సరిపోల్చి చూశారు. రోగులు, వారి సహాయకులకు అందించే ఆహారంలో నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదన్న ఫిర్యాదులపై ఫుడ్ సేఫ్టీ అధికారులు క్యాంటీన్‌లో తనిఖీలు నిర్వహించారు. ఆహార పదార్థాల పరిశుభ్రతను పరిశీలించి, పలు శాంపిళ్లను ల్యాబ్ పరీక్షల కోసం సేకరించారు. మందులు, వైద్య సామగ్రి కొనుగోలు కాంట్రాక్టుల్లో నిబంధనలు ఉల్లంఘించి కొన్ని ప్రైవేట్ సంస్థలకు అనుకూలంగా వ్యవహరించారని, దాంతో పాటు క్యాంటీన్ నిర్వహణలో అక్రమాలు జరుగుతున్నాయని వచ్చిన ఫిర్యాదుల ఆధారంగానే ఈ దాడులు జరిగాయి.

यूनियन बैंक ऑफ इंडिया యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ)

అస్సెట్ రికవరీ శాఖ టెక్నో క్రాఫ్ట్స్ ఇండస్ట్రియల్ ఎస్టేట్స్, బాలానగర్, మెయిన్‌రోడ్డు, హైదరాబాద్–500037, తెలంగాణ

తాకట్టు క్రింద వాహనం అమ్మకం కొరకు ఇ-వేలం ప్రకటన

శ్రీమతి సుజాత రత్లావత్ నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు బకాయి 30–09–2026 నాటికి **రూ. 27,24,765.13 /– (ఇరవై ఏడు లక్షల ఇరవై నాలుగు వేల ఏడు వందల అరవై ఐదు రూపాయల పదమూడు పైసలు మాత్రమే)** + తదుపరి వడ్డీ, వ్యయాలు మరియు చార్జీలతో రాబట్టుకొనుటకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు తాకట్టుపెట్టబడిన/ ఛార్జ్ చేయబడిన, బ్యాంక్ ద్వారా జప్తు విధానం ద్వారా స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించిన వాహనం " ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా" మరియు " అక్కడ ఏమున్నదో అదే" ప్రాతిపదికన **16–11–2026**న విక్రయించబడతాయని ప్రత్యేకించి రుణగ్రహీత (లు)/ హామీదారు (లు)కు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.

రిజర్వుధర మరియు బయానా డిపాజిట్, బిడ్ పెంపుదల కూడా దిగువ ఇవ్వబడింది.

రుణగ్రహీత (లు)/ హామీదారు (లు) పేరు మరియు చిరునామా: 1. శ్రీమతి సుజాత రత్లావత్, భర్త రవి రత్లావత్, ఇంటి నం. 9–1–202/140, వాంబే కాలనీ, లక్ష్మీగూడ, హనుమాన్ టెంపుల్ దగ్గర, రోడ్ నం.6, కాటేదాన్, కె.వి.రంగారెడ్డి, హైదరాబాద్–500077 మరియు **2. శ్రీమతి సుజాత రత్లావత్, భర్త రవి రత్లావత్,** P.No.845, గ్రౌండ్ ఫ్లోర్, సెక్రెటేరియట్ కాలనీ, గోల్డెన్ టెంపుల్, మణికొండ, హైదరాబాద్–500089 మరియు **3. శ్రీమతి సుజాత రత్లావత్, భర్త రవి రత్లావత్,** ఇం.నం. 5–96, కాంచిరావుపల్లె, పెబ్బేరు, వనపర్తి, తెలంగాణ–509120.

వాహనం వివరణ

క్ర. సం.	వాహనం వివరణ	వివరాలు	రిజర్వు ధర / బయానా/ బిడ్ పెంపుదల
1	రిజిస్ట్రేషన్ నెంబరు	TG 13 T 2702	
2	నమోదిత యజమాని	శ్రీమతి రత్లావత్ సుజాత	
3	రిజిస్ట్రేషన్ తేది	12.12.2024	Rs.13,86,000/- (పదమూడు లక్షల ఎనభై ఆరు వేల రూపాయలు మాత్రమే)
4	వాహనం తరగతి / రంగు	Maxi Cab/White	
5	వినియోగించిన ఇంధనం	Diesel	Rs.1,38,600/-
6	తయారీ / మోడల్	Toyota Innova Crysta 2.4G (GX+ MT) BSVI-PH2-8-Seater	(ఒక లక్ష ముప్పై ఎనిమిది వేల ఆరు వందల రూపాయలు మాత్రమే)
7	ఛాసిస్ నెంబరు	MBJJB8EM9016733781024	
8	ఇంజిన్ నెంబరు	2GDA840449	Rs.13,860/- (పదమూడు వేల ఎనిమిది వందల అరవై రూపాయలు మాత్రమే)
9	తయారీ నెల / సంవత్సరం	10/2024	
10	RTA	RTA-Hyderabad-WZ-TG013	

ఇ- వేలం తేది మరియు సమయం: 16–11–2026 మ. 12.00 గం. నుండి మ. 03.00 గం.

(5 నిమిషాల అపరిమిత ఆటో ఎక్స్‌టెన్షన్స్‌తో) ఇ–వేలం వెబ్‌సైట్ - **https://www.bankeauctions.com**

బయానా దాఖలుకు చివరి తేది : 16–11–2026న మ. 02.00 గం. వరకు

వాహనాల తనిఖీ కొరకు తేది మరియు సమయం: 13–11–2026న ఉ. 11.00 గం.నుండి సా. 04.00 గం.

బయానా మరియు బిడ్ మొత్తం చెల్లింపు కొరకు బ్యాంకు ఖాతా & IFSC కోడ్ వివరాలు
A/c No.560001980050000; IFSC Code– UBIN0556009.
ఖాతా పేరు/ శాఖ–ఇన్‌వార్డ్ RTGS/అస్సెట్ రికవరీ శాఖ, హైదరాబాద్

లాగిన్ ఐడి & పాస్‌వర్డ్, డేటా అప్‌లోడింగ్ బిడ్ డాక్యుమెంట్స్ దాఖలు, ఆన్‌లైన్‌లో శిక్షణ/ ప్రదర్శన , ఇంటర్ సే బిడ్డింగ్ మొ.వాటిలో సహాయం కావల్సిన ఆసక్తిగల బిడ్డర్లు సంప్రదించండి: **https://www.bankeauctions.com, M/s. C1 India Pvt Ltd, టెలి: హెల్ప్‌లైన్ నం.7291981124/25/26 మొబైల్ నం.: 9948182222, శ్రీ ధరణి కృష్ణ, హెల్ప్‌లైన్ ఇ–మెయిల్ ఐడి: dharani.p@c1india.com & support@bankeauctions.com.**

ఆన్‌లైన్ ఇ–వేలం బిడ్ ఫారం కలిగిన ఇ–వేలం టెండరు డాక్యుమెంట్, డిక్లరేషన్, ఆన్‌లైన్ ఇ–వేలం అమ్మకం యొక్క సాధారణ నియమ నిబంధనలు https://www.bankeauctions.comలో లభిస్తాయి.

బిడ్ దాఖలుకు ముందు వాహనం యొక్క కండిషన్ మరియు డాక్యుమెంటేషన్ గురించి తనిఖీ చేసుకొని మరియు సంతృప్తి చెందుట ఆసక్తిగల బిడ్డర్ల బాధ్యత. ఎవరైనా వ్యక్తి లేదా కార్పొరేట్ పాల్గొన్నప్పుడు అన్ని విధాలుగా అమ్మకం క్రింద ఆస్తిని ప్రభావితం చేయు క్లెయిమ్‌లు / బకాయిలు మరియు ఆస్తులుగా తమకు తాము బిడ్డర్లు సంతృప్తి చెందినట్లుగా భావించగలరు.

బ్యాంకుకు తెలిసిన ఉత్తమ పరిజ్ఞానం మేరకు ఆస్తి / వాహనంపై ఎటువంటి తాకట్టు రుణబారాలు లేవు. అయితే కాగోరు బిడ్డర్లు వేలానికి ఉంచబడిన తాకట్టు రుణభారాలు మరియు ఆస్తిని ప్రభావితం చేయు క్లెయిమ్‌లు / హక్కులు / బకాయిలు గురించి తమ బిడ్ దాఖలుకు ముందు తమ స్వంత విచారణలు చేసుకోవలెను. ఇ–వేలం అమ్మకం ఎటువంటి ప్రాతినిధ్యం వహించదు మరియు ఆస్తి అమ్మకానికి బ్యాంకు ఏదేని నిబద్ధత లేదా ఏదేని ప్రాతినిధ్యం కలిగిఉన్నట్లుగా భావించరాదు.

ఏదేని మూడవ పార్టీ క్లెయిమ్‌లు / హక్కులు / బకాయిల కొరకు ఏవిధంగాను బ్యాంకు బాధ్యత వహించదు.


వేలం సంబంధిత విచారణల కొరకు శాఖను సంప్రదించండి లేదా ఇ–మెయిల్ **ubin0556009@ unionbankofindia.bank.in**కు ఇ–మెయిల్ చేయండి. లేదా సంప్రదించండి **చీఫ్ మేనేజర్, యతీష్ భట్ (8077983839) / డీలింగ్ ఆఫీసర్, రాజశేఖర్ (9000047286)**

గమనిక: గెలుపొందిన బిడ్డరు వాహనం రిజిస్ట్రేషన్ (FRC) మార్పు కొరకు మరియు వాహనం యొక్క పెండింగులో పన్నులు మరియు చలాన్‌లు చెల్లించుటకు బాధ్యులౌతారు.

తేది: 29–10–2026, ప్రదేశం: హైదరాబాద్ అధీకృత సంతకందారు,యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ARB

ఆ 550 ఎకరాలు ప్రభుత్వానివే!

- మియాపూర్ భూముల వివాదంలో సుప్రీంకోర్టు కీలక తీర్పు
- ప్రైవేట్ వ్యక్తుల అప్పీళ్లు కొట్టివేత
- హైకోర్టు తీర్పునకు సమర్ధన
- 23 ఏళ్ల న్యాయపోరాటానికి తెర
- సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవ.. ప్రభుత్వం చారిత్రక విజయం



హైదరాబాద్, అక్టోబర్ 29 (విజయక్రాంతి) : మియాపూర్ భూముల వివాదంలో తెలంగాణ ప్రభుత్వం చారిత్రాత్మక విజయం సాధించింది. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం మియాపూర్ గ్రామ పరిధిలోని సర్వే నంబర్లు 100, 101కు సంబంధించిన వివాదంలో సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. సుమారు 550 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో ఉన్న ప్రభుత్వ భూములపై హక్కులు కోరుతూ ప్రైవేట్ వ్యక్తులు దాఖలు చేసిన అప్పీళ్లను (సివిల్ అప్పీల్ నెం.10699/2013 తదితర కేసులు) సుప్రీంకోర్టు గురువారం కొట్టివేసింది. జస్టిస్ ఎం.ఎం. సుందరేశ్, జస్టిస్ సతీష్ చంద్ర శర్మతో కూడిన ధర్మాసనం ఈ తీర్పు వెలువరించింది. దీంతో వేల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములపై సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న న్యాయ వివాదానికి ముగింపు లభించింది.

పక్కా ఆధారాలతో సుప్రీంకోర్టులో వాదనలు

మియాపూర్ సర్వే నంబర్ 100లో 277 ఎకరాల 5 గుంటలు, సర్వే నంబర్ 101లో 273 ఎకరాల 34 గుంటల భూమి ప్రభుత్వ భూమిగా రెవెన్యూ రికార్డుల్లో నమోదై ఉంది. ఈ భూములపై హక్కులు కోరుతూ ప్రైవేట్ వ్యక్తులు న్యాయస్థానాలను ఆశ్రయించారు. ఈ కేసుల్లో 1997లో ప్రత్యేక న్యాయస్థానం, 2003లో హైకోర్టు ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పులు ఇచ్చాయి. హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ ప్రైవేట్ వ్యక్తులు సుప్రీంకోర్టుకు వెళ్లారు. అప్పటి నుంచి దాదాపు 23 ఏళ్లుగా ఈ కేసు పెండింగ్‌లో ఉంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం రేవంత్‌రెడ్డి ఈ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించారు. అత్యంత విలువైన ప్రభుత్వ భూములను పరిరక్షించేందుకు న్యాయపరమైన చర్యలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. సీఎం ప్రత్యేక పర్యవేక్షణలో ప్రభుత్వ యంత్రాంగం, న్యాయ నిపుణుల మధ్య సమన్వయం పెంచి సుప్రీంకోర్టులో కేసుల విచారణకు అవసరమైన చర్యలు చేపట్టారు. ప్రభుత్వ పక్షాన సీనియర్ న్యాయవాది వైద్యనాథన్ సమర్థవంతమైన వాదనలు వినిపించారు. మియాపూర్ భూములు ప్రభుత్వానికే చెందుతాయని స్పష్టం చేసే పాత రెవెన్యూ రికార్డులు, సేత్వార్, క్లాసర్ రిజిస్టర్, గత న్యాయస్థానాల తీర్పులను ప్రభుత్వం తరపున ఆధారాలుగా సమర్పించారు. ప్రైవేట్ వ్యక్తులు హక్కులు కోరుతూ చూపిన రెవెన్యూ ఎంట్రీల్లో అవకతవకలు ఉన్నాయని గత న్యాయస్థానాలు గుర్తించిన అంశాలను ప్రభుత్వ వాదనల్లో ప్రస్తావించారు. ప్రభుత్వ తరపు న్యాయవాదుల వాదనల అనంతరం సుప్రీంకోర్టు ప్రైవేట్ వ్యక్తుల అప్పీళ్లను కొట్టివేయడంతో రాష్ట్ర ప్రభుత్వానికి కీలక విజయం లభించింది.

यूनियन बैंक ऑफ इंडिया యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ)

అస్సెట్ రికవరీ శాఖ మొదటి అంతస్తు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బిల్డింగ్, TIE గేట్ నం.2 ప్రక్కన , మెయిన్ రోడ్, బాలానగర్, హైదరాబాద్ –500037

ఇ–వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 మరియు9 నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ–వేలం అమ్మకం ప్రకటన.

దిగువ తెలిపిన రుణగ్రహీత (లు) మరియు హామీదారు (లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు దిగువ తెలిపిన బకాయి మొత్తం రాబట్టుకొనుటకు సెక్యూరిటీ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ ఛార్జ్ చేయబడిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూరిటీ క్రెడిటార్) యొక్క అధీకృత అధికారిచే **నిర్మాణాత్మక/ భౌతిక (వర్తించు విధంగా)** స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించిన స్థిరాస్తులు దిగువ తెలిపిన తేదీన **"ఎక్కడ ఎలా ఉన్నదో అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అదే"** ప్రాతిపదికన విక్రయించబడతాయని ముఖ్యంగా ప్రత్యేకించి రుణగ్రహీత (లు) మరియు హామీదారు (లు)కు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.

రిజర్వు ధర మరియు బయానా డిపాజిట్, బిడ్ పెంపుదల కూడా దిగువ తెలియజేయబడినవి.

1 **అప్లికెంట్/ రుణగ్రహీత/తనఖాదారు పేరు మరియు చిరునామా : శ్రీ చామల భాస్కర్ రెడ్డి, తండ్రి సి. వెంకట రెడ్డి,** ఫ్లాట్ నం. 303, ప్లాట్ నం. 66, సుజాత రెసిడెన్సీ, P&T కాలనీ, మేడిపల్లి, ఘట్‌కేసర్, మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లా–500098, తెలంగాణ, **కో–అప్లికెంట్: శ్రీమతి చామల స్వప్న, భర్త భాస్కర్ రెడ్డి,** ఫ్లాట్ నం. 303, ప్లాట్ నం. 66, సుజాత రెసిడెన్సీ, P&T కాలనీ, మేడిపల్లి, ఘట్‌కేసర్, మేడ్చల్–మల్కాజ్‌గిరి జిల్లా–500098, తెలంగాణ. **అప్లికెంట్/ రుణగ్రహీత/తనఖాదారు: చామల భాస్కర్ రెడ్డి, తండ్రి సి. వెంకట రెడ్డి,** ప్లాట్ నం.1, మెరుగు సత్తయ్య లేఔట్, రిజిస్ట్రేషన్ ఆఫీస్ రోడ్డు, ఇందిరమ్మ కాలనీ, లింగారెడ్డిపల్లి గ్రామం, సిద్దిపేట, సిద్దిపేట జిల్లా–502103.

స్థిర సెక్యూర్డ్ ఆస్తిని విక్రయించి రాబట్టుకొను సెక్యూర్డ్ రుణం: 30–09–2026 నాటికి **రూ. 67,56,788.79** మరియు దానిపై తదుపరి వడ్డీ, ఛార్జీలు, వ్యయాలు మరియు ఖర్చులతో.

విక్రయించే స్థిర సెక్యూర్డ్ ఆస్తుల వివరణ :

SRO సిద్దిపేట్, సేల్ డీడ్ డాక్యుమెంట్ నం. 6957/2016 ద్వారా కవర్ చేయబడిన తెలంగాణ, సిద్దిపేట జిల్లా, సిద్దిపేట, లింగారెడ్డిపల్లి గ్రామంలో గల 171 చ.గజాల విస్తీర్ణం మొత్తంలో ప్లాట్ నం. 1, సర్వే నం. 562/ఎ, 562/ఎఎ1 వద్ద RCC రూఫ్డ్ G+2 నివాస ఇల్లు యావత్తూ మరియు సరిహద్దులు: ఉత్తరం ప్లాట్ నం. 2, దక్షిణం: 33 అడుగుల వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నం. 16, పడమర: పొడిశెట్టి సత్తయ్య ఖాళీ స్థలం & 33 అడుగుల రోడ్డు.

రిజర్వు ధర: రూ .39,50,000/- బయానా:రిజర్వు ధరలో 10% బిడ్ పెంపుదల : రూ .39,500/-

2 **రుణగ్రహీత/లు పేరు మరియు చిరునామా: శ్రీమతి తూముల ఎల్లవ్వ, భర్త శ్రీ తూముల బాలయ్య,** ఇం.నం. 7–4–3, ఫిష్ మార్కెట్ దగ్గర, పారుపల్లి వీధి, సిద్దిపేట, సిద్దిపేట జిల్లా, తెలంగాణ–502103. **సహ–రుణగ్రహీత : శ్రీ పొలస వినయ్ కుమార్, తండ్రి శ్రీ పొలస బాపురావు,** ఇంటి నం. 6–4–6, రాంనగర్, సిద్దిపేట, సిద్దిపేట జిల్లా, తెలంగాణ–502103.

స్థిర సెక్యూర్డ్ ఆస్తిని విక్రయించి రాబట్టుకొను సెక్యూర్డ్ రుణం: 30–09–2026 నాటికి **రూ. 40,04,060.68** మరియు దానిపై తదుపరి వడ్డీ, ఛార్జీలు, వ్యయాలు మరియు ఖర్చులతో.

విక్రయించే స్థిర సెక్యూర్డ్ ఆస్తుల వివరణ :

శ్రీమతి తూముల ఎల్లవ్వ, భర్త శ్రీ తూముల బాలయ్యకు చెందిన 200.00 చ.గజాల మొత్తంలో 25 చ.గజాల విస్తీర్ణపు UDS భూమి మరియు 955 చ.అడుగుల ప్లింత్ ఏరియాతో తెలంగాణ, సిద్దిపేట జిల్లా, సిద్దిపేట, ప్రశాంత్ నగర్, హైదరాబాద్ రోడ్, కలెక్టర్ ఆఫీసు వెనుకగల పిన్నాస్ ఎన్‌క్లేవ్ అపార్ట్‌మెంట్‌లో 2వ అంతస్తు, ఫ్లాట్ నం. 41, సర్వే నం. 1303లో ప్లాట్ నం. S1(1/8వ వంతు వాటా), ఇంటి నెం. 18–19–27/3/A కలిగిన నివాస ఫ్లాట్ యావత్తు మరియు సరిహద్దులు: **భూమి:** ఉత్తరం: 21' వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నం. 42, తూర్పు: ప్లాట్ నం. 40, పడమర: 21' వెడల్పు రోడ్డు. **ఫ్లాట్:** ఉత్తరం: ఖాళీ, దక్షిణం: కారిడార్ 6'–6", తూర్పు: ఖాళీ, పడమర: ఖాళీ.

రిజర్వు ధర: రూ .17,50,000/- బయానా:రిజర్వు ధరలో 10% బిడ్ పెంపుదల : రూ .17,500/-

3. **రుణగ్రహీత, కో–అప్లికెంట్ మరియు హామీదారు పేరు మరియు చిరునామా : శ్రీ కొర్తివాడ మణికంఠ , తండ్రి కె. శివకుమార్,** చిరునామా: ఇం.నం. 4–4–32, సుభాష్ రోడ్, సిద్దిపేట మండలం, మెదక్ రోడ్, సిద్దిపేట–502103. **శ్రీమతి కొర్తివాడ అనసూయ, భర్త కె. శివకుమార్,** చిరునామా: ఇం.నం. 4–4–32, సుభాష్ రోడ్, సిద్దిపేట మండలం, మెదక్ రోడ్, సిద్దిపేట–502103. **శ్రీమతి కొర్తివాడ అనసూయ, భర్త కె. శివకుమార్,** చిరునామా: ఫ్లాట్ నం. 403, SV రాఘవేంద్ర నిలయం, సర్వే నం. 1541, శివాజీ నగర్, సిద్దిపేట, తెలంగాణ–502103.

స్థిర సెక్యూర్డ్ ఆస్తిని విక్రయించి రాబట్టుకొను సెక్యూర్డ్ రుణం 30–09–2026 నాటికి **రూ. 33,70,066.51** మరియు దానిపై తదుపరి వడ్డీ, ఛార్జీలు, వ్యయాలు మరియు ఖర్చులతో

విక్రయించే స్థిర సెక్యూర్డ్ ఆస్తుల వివరణ:

సబ్ రిజిస్ట్రార్ సిద్దిపేట అర్బన్, జిల్లా రిజిస్ట్రార్ సిద్దిపేట ఎట్ సంగారెడ్డి, సిద్దిపేట జిల్లా, ప్రస్తుతం సిద్దిపేట మున్సిపాలిటీ, పాత జీపీ. ప్రశాంతి నగర్ వద్దగల సర్వే నం. 1541, ప్లాట్ నం. 57, 58, 59లో 781.66 చ.గజాల విస్తీర్ణపు భూమి మొత్తంలో 27.91 చ.గజాల విస్తీర్ణపు భూమి అవిభాజ్యవాటాతో సహ 885.00 చ.అడుగుల మొత్తం ఏరియాతో సహ మరియు దామాషా కామన్ ఏరియా బాల్కనీలు, గోడల మందం కలుపుకుని SV రాఘవేంద్ర నిలయం 4వ అంతస్తులో ఇంటి నం. 18–18–22/3 xతో పూర్తి చేయబడిన ఫ్లాట్ నం. 403 యావత్తూ మరియు **సరిహద్దులు: ఫ్లాట్ సరిహద్దులు:** ఉత్తరం: ఖాళీ, దక్షిణం: ఫ్లాట్ నం. 402, తూర్పు: కారిడార్, పడమర: ఖాళీ. **భూమి సరిహద్దులు:** ఉత్తరం: పొరుగువారి ఆస్తి, దక్షిణం: పొరుగువారి ఆస్తి, తూర్పు: నాలా, పడమర: రోడ్డు.

రిజర్వు ధర: రూ .18,10,000/- బయానా:రిజర్వు ధరలో 10% బిడ్ పెంపుదల : రూ .18,100/-

4. **రుణగ్రహీత పేరు మరియు చిరునామా : 1. మెస్సర్స్ వజహత ఏజెన్సీస్ (యజమాని: మీర్ వజహత్ అలీ),** బ్రైట్ స్కూల్ దగ్గర, ఈద్గా రోడ్, పిట్లం (గ్రా&మం), కామారెడ్డి జిల్లా, తెలంగాణ–503310. **యజమాని & హామీదారు: 2. శ్రీ మీర్ వజహత్ అలీ,** బ్రైట్ స్కూల్ దగ్గర, ఈద్గా రోడ్, పిట్లం (గ్రా&మం), కామారెడ్డి జిల్లా, తెలంగాణ–503310. **హామీదారు సహిత తనఖాదారు: 3. శ్రీమతి రజియా సుల్తానా,** భర్త లేట్ అయూబ్ అలీ, ఇంటి నం. 9–96/8/ఏ3, బ్రైట్ స్కూల్ దగ్గర, ఈద్గా రోడ్, పిట్లం (గ్రా&మం), కామారెడ్డి జిల్లా, తెలంగాణ–503310.

స్థిర సెక్యూర్డ్ ఆస్తిని విక్రయించి రాబట్టుకొను సెక్యూర్డ్ రుణం 30–09–2026 నాటికి **రూ. 1,34,72,044.64** మరియు దానిపై తదుపరి వడ్డీ, ఛార్జీలు, వ్యయాలు మరియు ఖర్చులతో

విక్రయించే స్థిర సెక్యూర్డ్ ఆస్తుల వివరణ:

శ్రీమతి రజియా సుల్తానాకు చెందిన తెలంగాణ–503310, కామారెడ్డి జిల్లా, పిట్లం గ్రామం మరియు మండలం, ఈద్గా రోడ్, శ్రీ సాయి స్కూల్ ప్రక్కనగల సర్వే నం. 916/ఏలో 1200 చ.గజాల విస్తీర్ణపు ప్లాట్‌పై నిర్మించిన ఇంటి నం. 9–96/8/ఏ3 కలిగిన నివాస మరియు స్కూల్ బిల్డింగ్, ఆర్.సి.సి.బిల్డింగ్ కలిగిన స్థిరాస్తి యావత్తూ మరియు **సరిహద్దులు:** ఉత్తరం: ఖాళీ స్థలం, దక్షిణం: రోడ్డు, తూర్పు: ఇల్లు, పడమర: రోడ్డు.

రిజర్వు ధర: రూ .56,00,000/- బయానా:రిజర్వు ధరలో 10% బిడ్ పెంపుదల : రూ .56,000/-

5. **రుణగ్రహీత/తనఖాదారు పేరు మరియు చిరునామా : మాసాని రవీందర్ రెడ్డి, తండ్రి బలరామ్ రెడ్డి,** ఇంటి నం. 5–5–39, ఓల్డ్ బాన్సువాడ–503187. **కో–అప్లికెంట్/రుణగ్రహీత/తనఖాదారు:** మాసాని అశోక్ రెడ్డి, తండ్రి బలరామ్ రెడ్డి,ఇంటి నం. 5–5–39, ఓల్డ్ బాన్సువాడ–503187. **మాసాని పద్మావతి, భర్త** లేట్ వెంకటరామ్‌రెడ్డి, ఇంటి నం. 5–5–39, ఓల్డ్ బాన్సువాడ–503187. **మాసాని అనిల్ కుమార్ రెడ్డి,** తండ్రి మాసాని రవీందర్, ఇంటి నం. 5–5–39, ఓల్డ్ బాన్సువాడ–503187. **మాసాని సౌజన్యరెడ్డి,** భర్త అనిల్ రెడ్డి, ఇంటి నం. 5–5–39, చమన్ గల్లీ, బాన్సువాడ , నిజామాబాద్ జిల్లా–503187. **కో–ఆబ్లిగెంట్/కో–అప్లికెంట్/రుణగ్రహీత: మాసాని ప్రవీన్ కుమార్,** తండ్రి మాసాని రవీందర్ రెడ్డి, ఇంటి నం. 5–5–39, ఓల్డ్ బాన్సువాడ–503187

స్థిర సెక్యూర్డ్ ఆస్తిని విక్రయించి రాబట్టుకొను సెక్యూర్డ్ రుణం 30–09–2026 నాటికి **రూ. 51,41,955.61** మరియు దానిపై తదుపరి వడ్డీ, ఛార్జీలు, వ్యయాలు మరియు ఖర్చులతో

విక్రయించే స్థిర సెక్యూర్డ్ ఆస్తుల వివరణ:

రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా, బాన్సువాడ మరియు రిజిస్ట్రేషన్ జిల్లా, నిజామాబాద్, నిజామాబాద్ జిల్లా, బాన్సువాడ మండలం, బాన్సువాడ గ్రామ పంచాయతీ లిమిట్స్ పరిధిలో బాన్సువాడ గ్రామం వద్దగల 5303.75 చ.అడుగులు, సంబంధిత 1018 చ.గజాలు (నిర్మాణ ఏరియా స్థలం 897.44 చ.గజాలు) (సర్వే నం. 710లో నిర్మించబడింది) విస్తీర్ణం, గ్రామ పంచాయతీ డోర్ నం. 5–5–113/1సి కలిగిన సెల్లార్, గ్రౌండ్ ఫ్లోర్, 3పై అంతస్తులు కలుపుకుని స్థిరాస్తి అనగా ప్రస్తుతమున్న ఆర్.సి.సి. షాపులు మరియు భవనం యావత్తూ మరియు **సరిహద్దులు: ఆస్తి సరిహద్దులు:** ఉత్తరం: బి. గంగారెడ్డి భూమి, దక్షిణం: 50'–0" వెడల్పు రోడ్డు, తూర్పు: 22'–0" వెడల్పు రోడ్డు, పడమర: మాసాని గంగారెడ్డి భూమి.

రిజర్వు ధర: రూ .3,00,00,000/- బయానా:రిజర్వు ధరలో 10% బిడ్ పెంపుదల : రూ .3,00,000/-

ఇ–వేలం తేదీ & సమయం: 26–11–2026న మ.12.00 గం. నుండి సా. 5.00గం.
(10 నిమిషాల అపరిమిత ఆటో ఎక్స్‌టెన్షన్స్‌తో) ఇ–వేలం వెబ్‌సైట్ : https://baanknet.com

బయానా దాఖలుకు చివరి తేదీ: బయానాను వేలం సమయం ముగిసేలోగా ఆస్తి ఐడితో బయానా మొత్తం డిపాజిట్ చేయాలి మరియు లింక్ / మ్యాప్ చేయాలి. ఏదేని సాంకేతిక అంతరాయాన్ని నివారించేందుకు ముందుస్తుగా ఆస్తి ఐడితో బయానా మొత్తాన్ని డిపాజిట్ చేయవలసిందిగా మరియు లింక్/మ్యాప్ చేయవలసిందిగా సూచించబడుతున్నారు.

ఆన్‌లైన్ ఈ–వేలం వెబ్ పోర్టల్ / వెబ్‌సైట్ ద్వారా నిర్వహించబడుతుంది. రిజిస్ట్రేషన్, లాగిన్ మరియు బిడ్డింగ్ రూల్స్ కొరకు దిగువ సైట్‌లను దర్శించండి. ఆన్‌లైన్ ఈ–వేలం 10 నిమిషాల అపరిమిత ఆటో ఎక్స్‌టెన్షన్స్‌తో పైన తెలిపిన తేదీ మరియు సమయం వద్ద వెబ్ పోర్టల్ / వెబ్‌సైట్: **https://baanknet.com** ద్వారా నిర్వహించబడుతుంది. కాగోరు బిడ్డర్లు / కొనుగోలుదారులు తమ మొబైల్ నంబరు మరియు చెల్లుబాటులోగల ఇ–మెయిల్ ఐడి ఉపయోగించి **https://baanknet.com** (వెబ్‌సైట్ హోమ్ పేజీలో ఏర్పాటు చేయబడిన బయ్యర్ రిజిస్ట్రేషన్ – లింక్) ద్వారా నమోదు చేసుకోవలసి ఉంటుంది.

కాగోరు బిడ్డర్లు / కొనుగోలుదారులు KYC డాక్యుమెంట్లు మరియు బ్యాంక్ వివరాలు అప్‌లోడ్ చేయవలసి ఉంటుంది. మొబైల్ నంబర్ మరియు ఇ–మెయిల్ ఐడి ఉపయోగించి **https://baanknet.com**పై నమోదు చేసుకోవలసి ఉంటుంది.

వేలం సంబంధిత విచారణల కొరకు **ఇ–మెయిల్: ubin0556009@Unionbankofindia.Bank.in** కు ఇ–మెయిల్ చేయండి లేదా విచారణల కొరకు సంప్రదించు నం. 8291220220. విచారణల కొరకు సంప్రదించు నం.**9885599551 / 9987321173.**

బిడ్డర్లు తమ బిడ్లు దాఖలు చేయుట మరియు ఇ–వేలం అమ్మకం ప్రొసీడింగ్స్‌లో పాల్గొనుటకు ముందు వేలం అమ్మకం యొక్క సవివరమైన నియమనిబంధనల కొరకు వెబ్‌సైట్ **https://baanknet.com** మరియు **https://www.unionbankofindia.bank.in /auction-property/view-auction-property.aspx** చూడగలరు. గెలుపొందిన బిడ్డరుకు ఇ–బిడ్డింగ్ ప్రక్రియ ముగిసిన తర్వాత PSB Alliance Pvt. Ltd ద్వారా ఇ–మెయిల్ ద్వారా తెలియజేయబడుతుంది.

గమనిక: అమ్మకం ఏవేని పెండింగ్‌లో ఉన్న సెక్యూరిటైజేషన్ అప్లికేషన్ (SA) నం. ఫలితానికి లోబడి ఉంటుంది.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8 మరియు 9 క్రింద స్థిర సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం కొరకు 15 రోజుల ప్రకటన.

తేది: 26–10–2026, ప్రదేశం: హైదరాబాద్ అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

PROFECTUS CAPITAL

ప్రొఫెక్టస్ క్యాపిటల్ ప్రైవేట్ లిమిటెడ్

రిజిస్టర్డ్ మరియు కార్పొరేట్ ఆఫీస్ చిరునామా: ఆఫీస్ నం. 3B, 35 నుండి 40, 3వ అంతస్తు, ఫీనిక్స్ ప్యారగాన్ ప్లాజా, LBS మార్గ్, కుర్లా (వెస్ట్), ముంబయి – 400070

సెక్షన్ 13 (2) క్రింద డిమాండ్ నోటీసు

దిగువ తెలిపిన రుణగ్రహీత మరియు సహ–రుణగ్రహీతలు అయిన మీరు షెడ్యూల్ తెలిపిన ఆస్తులను తనఖాపెట్టుట ద్వారా రుణం పొందారు మరియు దిగువ తెలిపిన మీరు లోన్ అగ్రిమెంట్ కొరకు రుణగ్రహీత/సహ–రుణగ్రహీతలు/హామీదారుగా ఉన్నారు. మీరు డిఫాల్టర్ అయినందువల్ల మీ రుణఖాతా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సంక్షిప్తంగా SARFAESI చట్టం)లోని నిబంధనల క్రింద నిరర్థక ఆస్తిగా వర్గీకరించబడింది. **ప్రొఫెక్టస్ క్యాపిటల్ ప్రైవేట్ లిమిటెడ్** అయిన మేము మీరు పేర్కొన్న చిరునామాకు SARFAESI చట్టం లోని సెక్షన్ 13(13)తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు జారీ చేశాము. మీకు స్పీడ్ పోస్ట్/ రిజిస్టర్ పోస్ట్ ద్వారా మీకు నోటీసులు పంపాము. మీరు హామీ ఉన్న రుణాల చెల్లింపులో మీరు విఫలమైనందున సదరు నోటీసులలో సారాంశము తెలియజేయబడింది. అందువల్ల సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3 (1) నిబంధనలు మరియు SARFAESI చట్టంలోని సెక్షన్ 13(2) నిబంధనగా నోటీసు అందజేయుటకు ప్రస్తుత ప్రచురణ చేయబడింది.

డిమాండ్ నోటీసు తేది	26-10-2026	రుణ ఖాతా నం.	PLPBHYDO017876	NPA తేది	04-10-2026
ఖాతా, రుణగ్రహీత (లు) & హామీదారు (లు) పేరు	శ్రీ పోల రెడిమేడ్స్ (రుణగ్రహీత) పోల అనిల్ కుమార్ (సహ–రుణగ్రహీత) పోల శిల్ప (సహ–రుణగ్రహీత)				
డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం	22–10–2026 నాటికి బకాయి రూ. 83,50,460/– (ఎనభై మూడు లక్షల యాభై వేల నాలుగు వందల అరవై రూపాయలు మాత్రమే)				
ఎన్‌ఫోర్స్ చేయదగిన సెక్యూరిటీ వివరాలు	మహబూబ్‌నగర్ జిల్లా, అచ్చంపేట్ గ్రామ పంచాయతీ, మండలం, టౌన్, తాలుకా వద్ద గల 1664.00 చ.అ.ల (గ్రౌండ్ ఫ్లోర్ 832 చ.అ.లు + మొదటి అంతస్తు, 832 చ.అ.లు) బిల్టప్ ఏరియాతో 92.44 చ.గ.లు లేదా 77.28 చ.మీ.లకు సమానమైన విస్తీర్ణం ఇం.నం. G F 5–74 & 5–75, F F 5–76 యావత్తూ మరియు సరిహద్దులు: ఉత్తరం: R&B రోడ్డు, దక్షిణం: పి.శ్రీనివాసులు గుప్తా ఇల్లు, తూర్పు: రోడ్డు, పడమర:పి.శ్రీనివాసులు గుప్తా షాపు.				

వడ్డీ మరియు వ్యయాలతో సహ పైన తెలిపిన మొత్తాన్ని ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజుల కాలవ్యవధిలోగా **ప్రొఫెక్టస్ క్యాపిటల్ ప్రైవేట్ లిమిటెడ్**కు మీ బకాయిలు పూర్తిగా చెల్లించవలసిందిగా ఇందుమూలంగా మీరు కోరబడుతున్నారు. లేనియెడల రుణగ్రహీత, సహ–రుణగ్రహీతలు మరియు హామీదారుల సెక్యూర్డ్ ఆస్తులను స్వాధీనం చేసుకొనుటతో సహ సెక్యూర్డ్ ఆస్తులలో అన్ని లేదా ఏదేని ఒకటి లేదా మరిన్ని వాటిపై సదరు చట్టంలోని నిబంధనల క్రింద తగిన చర్య ప్రొఫెక్టస్ క్యాపిటల్ ప్రైవేట్ లిమిటెడ్ తీసుకుంటుంది. దిగువవాటితో కలుపుకుని సదరు చట్టం క్రింద ప్రొఫెక్టస్ క్యాపిటల్ ప్రైవేట్ లిమిటెడ్‌కు అధికారం లభిస్తుంది : (1) సెక్యూర్డ్ ఆస్తిని విడిపించుకొనుటకు లీజు,అసైన్‌మెంట్ విధానం ద్వారా బదిలీ చేయుటకు హక్కులతో సహ రుణగ్రహీత, సహ–రుణగ్రహీతలు మరియు హామీదారుల సెక్యూర్డ్ ఆస్తులను స్వాధీనం చేసుకొను అధికారం (2) సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొను మరియు లీజు, అసైన్‌మెంట్ లేదా అమ్మకం విధానాల ద్వారా బదిలీ చేయుటకు హక్కులు కలుపుకుని సెక్యూర్డ్ ఆస్తుల నిర్వహణ చేపట్టుట మరియు ప్రొఫెక్టస్ క్యాపిటల్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా సెక్యూర్డ్ ఆస్తులను ఏదేని బదిలీ మీద్వారా చేయబడిన బదిలీగా బదిలీ చేయుటకు సెక్యూర్డ్ ఆస్తుల హక్కులు మరియు రిలేషన్ అన్నింటిలో వెచ్చిస్తుంది.

సదరు చట్టంలోని సెక్షన్ 13 (13)లోని నిబంధనల ప్రకారం ప్రొఫెక్టస్ క్యాపిటల్ ప్రైవేట్ లిమిటెడ్ ముందస్తు అనుమతి లేకుండా ప్రొఫెక్టస్ క్యాపిటల్ ప్రైవేట్ లిమిటెడ్‌కు తాకట్టుపెట్టిన / తనఖాపెట్టిన మరియు పైన తెలిపిన ప్రకారం సెక్యూర్డ్ ఆస్తులలో ఏదేని అమ్మకం, లీజు లేదా ఇతరత్రా (మీ వ్యాపారం యొక్క సాధారణ విధానంలో కాకుండా) విధానం ద్వారాగానీ బదిలీ చేయుట నుండి మీరు ఇందుమూలంగా నిరోధింపబడుతున్నారు.

ప్రదేశం: నాగర్‌కర్నూల్, తెలంగాణ సం/– అధీకృత అధికారి
తేది: 30–10–2026 ప్రొఫెక్టస్ క్యాపిటల్ ప్రైవేట్ లిమిటెడ్

కేటీఆర్‌పై వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నా

- వారి పట్ల దురుద్దేశం లేదు
- 'ఎక్స్'లో మాజీ మంత్రి కొండా సురేఖ వివరణ

హైదరాబాద్,అక్టోబర్ 29 (విజయక్రాంతి): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పై గతంలో తాను చేసిన వ్యక్తిగత, నిరాధార మైన వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నట్లు కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు, మాజీ మంత్రి కొండా సురేఖ ప్రకటించారు. ఈ మేరకు గురువారం సోషల్ మీడియా 'ఎక్స్' వేదికగా ఈ విషయాన్ని వెల్లడించారు. అప్పటి రాజకీయ పరిస్థితులు, ప్రతిపక్షాలను విమర్శించే క్రమంలోనే ఆ వ్యాఖ్యలు చేయాల్సి వచ్చిందని ఆమె స్పష్టం చేశారు. కేటీఆర్‌ను కానీ, ఆయన కుటుంబ సభ్యులను కానీ ఉద్దేశపూర్వ కంగా బాధపెట్టాలనో, వారి ప్రతిష్ఠకు భంగం కలిగించాలనే దురుద్దేశం తనకు ఎంతమాత్రం లేదన్నారు. తన వ్యాఖ్యలతో వారిని నొప్పించి ఉంటే చింతిస్తున్నానని, ఆనాటి వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లు కొండా సురేఖ వెల్లడించారు.

'బీసీ మహిళననే తప్పించారు'

మంత్రివర్గం నుంచి తనను తొలగించడంపై కొండా సురేఖ అసంతృప్తి వ్యక్తం చేశారు. తగిన కారణం చూపకుండా, వివరణకు అవకాశం ఇవ్వకుండా మంత్రి పదవి నుంచి తప్పించారని పేర్కొన్నారు. బీసీ మహిళను కావడం వల్లే తనపై ఈ విధమైన చర్యలు తీసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ పరిణామాలు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. కేటీఆర్‌కు క్షమాపణ చెప్పడంతో పాటు, ప్రభుత్వంపై బహిరంగంగానే అసంతృప్తి వెళ్లగక్కడం తెలంగాణ రాజకీయాల్లో కొత్త సమీకరణలకు దారి తీయనున్నాయా? అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. గులాబీ గూటికి చేరేందుకు బాటలు సుగమం చేసుకుంటున్నారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.